తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడి పేరు సముచితం

సోమనాథుడి స్మృతి వనాన్ని సందర్శించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది రాజేందర్ ప్రకాశ్

పాలకుర్తి, సెప్టెంబర్ 19: తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుడి పేరు మాత్రమే సముచితమని తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది కొప్పోలు రాజేందర్‌ప్రకాశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో రాజేంద్రప్రకాశ్ దంపతులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పాలకుర్తి, వల్మిడి, బమ్మెరలోని మహాకవుల చారిత్రక విశేషాలను తిలకించారు. మహాకవి పాల్కురికి సోమనాథుడి స్మృతి వనాన్ని సందర్శించిన ఆనంతరం ఆయన మాట్లాడారు. సోమనాథుడికి సాటి రాగల కవి తెలుగు సాహిత్యంలో లేరన్నారు. మహాకవులు నడియాడిన ప్రదేశం పాలకుర్తి ప్రాంతమని తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడి పేరు పెట్టేవిధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. వారివెంట సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, స్టేట్ టీచర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు బచ్చు భుజంగరావు, దేవగిరి రామన్న ఉన్నారు.

ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

రిజిష్టర్లను పరిశీలిస్తున్న ఏసీ పింకేశ్‌కుమార్

బచ్చన్నపేట, సెప్టెంబర్ 19 : ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను, పదో తరగతి విద్యార్థుల అభ్యస సామర్థ్యాలను పరిశీలించారు. ఇంటర్ విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి అనంతరం మాట్లాడారు. ఉపాధ్యాయులు కేరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డీఈవో రాము, మండల నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి చారి, అంగన్‌వాడీలు, వీవోఏలు, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గురుకుల' పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రంజిత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని టీఎస్ఎంఆర్ఈఐఎస్ పాఠశాలలో భోజన విరామ సమయంలో గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన రంజిత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల సొసైటీల్లో ఒకే పని వేళలను నిర్ణయిస్తూ ఇచ్చిన జీవో ఉత్తర్వులతో విద్యార్థులపై ఒత్తిడి పెంచి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని శాస్త్రీయంగా ఉండేలా పని వేళల్లో మార్పు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎండీ ఖాదర్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా డివిజన్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఉపాధ్యాయులు ప్రభుత్వం టైం టేబుల్ మార్చాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని టైం టేబుల్‌ను సవరించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల దుర్నీతిపై ఆధారాలతో రుజువు చేస్తాం

దేవరుప్పుల బీఆర్ఎస్ నాయకులు

విలేకరుల సమావేశంలో ఆధారాలు చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 19: దేవరుప్పుల కాంగ్రెస్ నాయకులు తామంతా తెల్ల కాగితాలమని, అవినీతి, బెదిరింపులు, కిడ్నాప్‌లకు పాల్పడలేదని ప్రెస్ మీట్‌లో తెలిపి చేతులు దులుపుకోవాలని చూశారని, వారు చేసిన ప్రతి దుర్నీతిని ఆధారాలతో సహా రుజువుచేయడానికి సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మాట్లాడారు. చినమడూరు ధ్రువా వెంచర్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కిడ్నాప్ చేసి, భయభ్రాంతులకు గురిచేసి చంపుతామని బెదిరించి భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని ప్రెస్ ముందు పెడుతున్నామన్నారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని దరఖాస్తు పెట్టాడని, ఇంకా ఆధారాలేం కావాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పీఏపై ఆరోపణలు వస్తే నేరుగా పార్టీ కార్యాలయంలో ఆయనే ప్రెస్‌మీట్ పెట్టడం వెనక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తమ నాయకులపై 10 తప్పుడు కేసులు కాంగ్రెస్ నాయకులు పెట్టారని, పార్టీపై, సమస్యలపై నేరుగా ఎమ్మెల్యే వాటిని పరిష్కరించాల్సి ఉండగా, ప్రైవేటు వ్యక్తులు జోక్యం చేసుకుంటున్నారని పేర్కొనారు. ఇప్పటికైనా మండల కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దాష్టికాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మీజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల నాయకులు బస్వ వెంకన్న, కోతి ప్రవీన్, తాటిపల్లి మహేశ్, కొత్త జలేందర్‌రెడ్డి, మల్లారెడి, రాజన్న, కృష్ణమూర్తి, రత్నాకర్‌రెడ్డి, వంగ అర్జున్, ఆలకుంట్ల యాదగిరి, సాయిలు, చిలుపురం సోమయ్య, రాంచంద్రు, మేకల సంపత్, మోహన్, శ్రీకాంత్, రమేశ్, భరత్, అరుణ్, దశరథ ఉన్నారు.

25, 26తేదీల్లో 'ఎస్‌జీఎఫ్' ఎంపిక పోటీలు

మండల నోడల్ అధికారి కొమురయ్య

స్టేషన్ ఘన్‌పూర్: సమావేశంలో మాట్లాడుతున్న మండల నోడల్ అధికారి కొమురయ్య

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 19: మండల స్థాయి 68వ ఎస్‌జీఎఫ్ క్రీడల ఎంపిక పోటీలు ఈనెల 25, 26 తేదీల్లో జడ్పీహెచ్ఎస్ శివునిపల్లి పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల నోడల్ అధికారి కొమురయ్య తెలిపారు. గురువారం శివునిపల్లి జడ్పీ హైస్కూల్ లో నోడల్ అధికారి అధ్యక్షతన పీఈటీలతో సమావేశం నిర్వహించారు. 25న బాలుర 14, 17సంవత్సరాల విభాగంలో, బాలికలకు 26వ తేదీన 14, 17 ఏండ్ల విభాగంలో క్రీడల ఎంపికలు ఉంటాయన్నారు. ప్రతి పాఠశాల నుంచి ప్రతిక్రీడకు ఐదుగురికి మాత్రమే అవకాశం ఇస్తారన్నారు. హెచ్ఎం కుసుమ రమేశ్, మండల క్రీడా కన్వీనర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకొండ రవి, పీడీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు.

నిర్వహించనున్నట్లు మండల నోడల్ అధికారి, ఎస్‌జీఎఫ్ మండల అధ్యక్షుడు ఎండీ ఫర్వేజ్ అన్నారు. గురువారం పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి నిర్వహించిన సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని పాఠశాలల నుచి విద్యార్థులకు క్రీడా ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. అండర్ -14, అండర్ -17 ఏండ్ల విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మండల స్కూల్ గేమ్స్ కన్వీనర్‌గా కూనూరు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్‌ను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిమ్మంపేట పీడీ హరితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీటీలు, పీఈటీలు రాము, వంశీకృష్ణ, రాజు, దిలీప్, నరేశ్, సాంబరాజు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

జఫర్‌గడ్‌లో 27, 28 తేదీల్లో..

జఫర్‌గడ్: మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 27, 28 తేదీల్లో ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా ఎంపిక పోటీలు

డాక్టర్ల కొట్లాట

- రోగుల ముందే సీహెచ్‌సీ, పీహెచ్‌సీ వైద్యుల గొడవ
- అవాక్కయిన రోగులు
- నువ్వా.. నేనా అంటూ దూషణ
- పాలకుర్తిలో ఘటన
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 19 : సీహెచ్‌సీ, పీహెచ్‌సీ డాక్టర్లు గొడవ పడ్డారు. రోగులను మీరే చూడాలి అంటే మీరే చూడాలి అంటూ ఇద్దరు కొట్టుకున్నంత పనిచేశారు. అనారోగ్య సమస్యలతో దవాఖానకు వచ్చే వారిని పట్టించుకోకుండా పంతానికి పోయి రోగుల ముందే నువ్వా నేనా అంటూ వ్యవహరించిన తీరుతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. ఈ సంఘటన గురువారం జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగింది. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ దవాఖానలు రెండు ఒకే దగ్గర ఉండడంతో నిత్యం గొడవలు జరుగుతున్నాయని సిబ్బంది వాపోతుండగా రోగులను చూడకుండా నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాలిలా ఉన్నాయి. సీహెచ్‌సీకి ఇటీవల సూపరింటెండెంట్‌గా డెంటల్ డాక్టర్ పరమేశ్వరి బాధ్యతలు తీసుకున్నారు. పీహెచ్‌సీలో డాక్టర్ స్ఫూర్తి స్పందన డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నెల 2న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేసి డాక్టర్లను మందలించారు. సీహెచ్‌సీ, పీహెచ్‌సీ డాక్టర్లు వేర్వేరుగా రోగులను చూడాలని ఆదేశించారు. బయోమెట్రిక్ సైతం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. కానీ అవేవీ పట్టించుకోకుండా పేషెంట్లను మీరే చూడాలి అంటే మీరే చూడాలి అంటూ వ్యక్తిగత దూషణలకు దిగినట్లు సమాచారం. 'నేను సూపరింటెండెంట్‌ను నా మాటే వినవా? నువ్వు కాంట్రాక్ట్ ఉద్యోగివి' అంటూ డాక్టర్ పరమేశ్వరి.. 'నువ్వు ఎవరైతే నాకేంటి నీతో నాకు పనిలేదని' డాక్టర్ స్ఫూర్తి స్పందన గొడవ పడినట్లు తెలిసింది. ఇలా వీరిద్దరు ఆవేశానికి లోనై గలాటా సృష్టించడంతో తక్షణమే కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు సీహెచ్‌సీ, పీహెచ్‌సీలను వేరుచేసి, డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని రోగులు, ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు

లింగాలఘనపురం, సెప్టెంబర్ 19: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు చేపట్టారు. నెల్లుట్లలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, మారుతి, సుల్తాన, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజు భోజనం చేసే ముందు హ్యాండ్‌వాష్ తప్పనిసరి

బచ్చన్నపేట: ప్రతిరోజు భోజనం చేసే ముందు హ్యాండ్‌వాష్ తప్పనిసరిగా చేసుకోవాలని ఎంపీడీవో వెంకటమల్లికార్జున్ సూచించారు. మండల కేంద్రంలో నిర్వహించిన పోషణమాసంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏపీఎం, జీపీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఈ నెల 24న మండలస్థాయిలో పోషణమాసం ఉ ఉంటుందన్నారు. ఏపీఎం నాగేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి చారి, సీసీలు విజయలక్ష్మి, నర్సింహులు, తిరుమల, సత్యనారాయణ, టీచర్లు గణపురం కవిత, జ్యోతి, వనజ, కౌసల్య, ఏఎన్ఎం శిరీష పాల్గొన్నారు.

ఓటరు జాబితాల్లో తప్పలుంటే ఫిర్యాదు చేయండి

జనగామ రూరల్, సెప్టెంబర్19: నూతనంగా గ్రామాలు, వార్డుల వారీగా ప్రచురించిన ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే ఈనెల 21లోపు జీపీల్లో కార్యదర్శికి ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, తహసీల్దార్ వెంకన్న, మండల ప్రత్యేకాధికారి నరేంద్ర అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు తెలిపిన సూచనలు, సలహాలు స్వీకరించిన ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు తమ గ్రామంలో ఓటు హక్కు పొందేందుకు ఫారం 7ను నింపి దరఖాస్తు చేయాలన్నారు. నాయకులు బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, బొల్లం శారదస్వామి, లింగాల నర్సిరెడ్డి, బనుక శివరాజుయాదవ్, బాలరాజు, నరేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి: డీపీవో

స్టేషన్ ఘన్‌పూర్: ఓటర్ల జాబితా సవరణకు అవకాశమున్నదని, ఇందుకు రాజకీయ నాయకులు సహకరించాలి డీపీవో స్వరూపారాణి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో డీపీవో మాట్లాడారు. తగు సమాచారం ఇస్తే కేవలం వార్డుల వారీగా మార్చి, మెర్జింగ్ ప్రాసెస్ చేస్తామని డీపీవో తెలిపారు. ఎంపీడీవో విజయశ్రీ, పార్టీల నాయకులు మాచర్ల గణేశ్, శిరీశ్‌రెడ్డి, రమేశ్, పాషా, రజాక్ పాల్గొన్నారు.

'ఓటరు సవరణ'ను వినియోగించుకోవాలి

లింగాలఘనపురం: మండలంలో ఓటరు సవరణకు చివరి అవకాశం కల్పించామని, సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అన్ని పార్టీల నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో ఓటరు జాబితాను ముద్రించి ఆయా జీపీ కార్యాలయాల్లో ఈనెల 13న ఏర్పాటు చేశామన్నారు. సవరణకు ఈ నెల 21 వరకు అవకాశం ఉన్నదని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీవో రఘురామకృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ సీతారాంనాయుడు, నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

బచ్చన్నపేట: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో మల్లికార్జున్ సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో వార్డుల వారీగా చేసి పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. ఓటర్లు సరిచూసుకొని అభ్యంతరాలుంటే బీఎల్‌వోలకు తెలుపాలన్నారు. సీనియర్ అసిస్టెంట్ పంకజ, ఆ యా పార్టీల ప్రతినిధులు బాల్‌రెడ్డి, చెంద్రారెడ్డి, పాండు, సోమిరెడ్డి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో స్వరూపారాణి

అభ్యంతరాలుంటే తెలపాలి

నర్మెట: జీపీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఓటరు జాబితాల్లో అభ్యంతరాలు, సవరణలుంటే వెంటనే దరఖాస్తులు అందించాలని ఎంపీడీవో అరవింద్‌చౌదరి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ గౌస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్: ఓటరు జాబితాపై మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో సుమన్ సమావేశ మయ్యారు. ఓటరు జాబితాపై 21 వరకు అభ్యంతరాల స్వీకరణ, 26లోపు మార్పు, చేర్పులు, తొలగింపు ప్రక్రియ ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను 28న ప్రకటిస్తామని తెలిపారు.

మార్పులు, చేర్పులుంటే అధికారులకు తెలుపాలి

దేవరుప్పుల: జీపీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఓటరు జాబితాల్లో సవరణలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మార్పులను బీఎల్‌వోలకు తెలుపాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్ఎన్ఎల్‌ను అమ్మేసిన కేంద్రం

రూ.320 కోట్లకు జపాన్ సంస్థకు విక్రయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: కేంద్ర సర్కార్ మరో ప్రభుత్వరంగ సంస్థను అమ్మేసింది. వాటాల విక్రయంలో భాగంగా ఫెర్రో స్క్రాప్ నిగం లిమిటెడ్(ఎఫ్ఎస్ఎన్ఎల్)ని జపాన్‌కు చెందిన కోనాయికీ ట్రాన్స్‌పోర్ట్ కో లిమిటెడ్‌కు రూ.320 కోట్లకు విక్రయించింది. స్టీల్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఎఫ్ఎస్ఎన్ఎల్..ఎంఎస్‌టీసీ లిమిటెడ్‌కు చెందిన 100 శాతం సబ్సిడరీ సంస్థ. ఈ ఎఫ్ఎస్ఎన్ఎల్ విక్రయానికి కేంద్రం గతంలోనే నిర్వహించిన బిడ్డింగ్ ప్రక్రియకు రెండు బిడ్డింగ్‌లు టెక్నికల్‌గా అర్హత సాధించాయి. వీటిలో జపాన్‌కు చెందిన కోనాయికీ అత్యధికంగా రూ.320 కోట్ల బిడ్డింగ్ దాఖలుకు కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, హెచ్‌డీ కుమార స్వామి నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రిజర్వు ధర రూ.262 కోట్లుకాగా, బిడ్డింగ్ రూ.320 కోట్లు దాఖలవడంతో దీనికి మొగ్గుచూపింది కేంద్రం. మరో బిడ్ ఇండిక్ జియో రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్(చందన్ స్టీల్ లిమిటెడ్‌కు చెందిన సబ్సిడరీ సంస్థ) దాఖలు చేసినట్లు తెలిపింది. టోక్యో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టైన కోనాయిక్ ట్రాన్స్‌పోర్ట్ కో లిమిటెడ్. సంస్థకు స్టీల్ రంగంలో 140 ఏండ్లకు పైగా అనుభవం ఉన్నది. 1979 నుంచి ఎఫ్ఎస్ఎన్ఎల్ స్టీల్ మిల్ సేవలను అందిస్తున్నది. పలు స్టీల్ ప్లాంట్ల నుంచి సేకరించిన స్క్రాప్ స్టీల్‌ను తిరిగి వినిమయంలో తెస్తున్నది సంస్థ.

హైదరాబాద్‌లో అల్ట్రావయలెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 19: ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన మోటార్‌సైకిళ్ల తయారీ సంస్థ అల్ట్రావయలెట్... తాజాగా రాష్ట్రంలోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లో తన తొలి షోరూంను గురువారం ప్రారంభించింది. దీంతో సంస్థకు ఇది ఐదో షోరూం కావడం విశేషం. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, కో-ఫౌండర్ నారాయణ్ సుబ్రమణియమ్ మాట్లాడుతూ.. వ్యాపార విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో అడుగుపెట్టినట్లు, ఈ ఏడాది చివరినాటికి మొత్తం అవుటిలెట్ల సంఖ్యను పదికి పెంచుకోబోతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అధిక మైలేజీని కోరుకుంటున్నవారిని దృష్టిలో పెట్టుకొని తొలి మాడల్ ఎఫ్77ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బైకు సింగిల్ చార్జింగ్‌తో 320 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నదన్నారు. దీంట్లో 7.1 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ ధర రూ.2.99 లక్షలుగాను. 10.1 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ రూ.3.99 లక్షలుగా నిర్ణయించింది. మరోవైపు, శుక్రవారం సంస్థ గంటకు 265 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఎఫ్99ని స్పోర్ట్స్ బైకును ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. వచ్చే 2-3మూడేండ్లలో మరో 3-4 మాడళ్లను దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్నట్లు ప్రకటించిన ఆయన... ఈ బైకులపై ఎనిమిదేండ్లు లేదా 8 లక్షల కిలోమీటర్ల వ్యారెంటీ కల్పిస్తున్నది.

సేల్స్‌ఫోర్స్ విస్తరణ

శాన్ ఫ్రాన్సిస్కో, సెప్టెంబర్ 19: కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ సేవల సంస్థ సేల్స్‌ఫోర్స్..భారత్‌లో తన వ్యాపారాన్ని శరవేగంగా విస్తరిస్తున్నది. హైదరాబాద్‌తోపాటు బెంగళూరులలో ఉన్న సెంటర్లను ఆధునీకరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టబోతున్నట్లు కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ అధికారి బ్రియాన్ మిల్హమ్ తెలిపారు. మరోవైపు, కంపెనీ దేశీయ హెడ్ అరుంధతీ భట్టాచార్య మాట్లాడుతూ..భారత్‌లో ఉద్యోగుల సంఖ్యను గడిచిన రెండేండ్లలో రెండింతలు పెంచినట్లు, ప్రస్తుతం 13 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని, మరింత మందిని తీసుకునే అవకాశాలున్నట్లు చెప్పారు.

హెరిటేజ్ ఐస్‌క్రీం ప్లాంట్

హైదరాబాద్, సెప్టెంబర్ 19: ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్..తాజాగా తెలంగాణలో ఐస్‌క్రీం ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. షామీర్‌పేట్‌లో రూ.204 కోట్ల పెట్టుబడితో నెలకొల్పబోతున్నట్లు తెలిపింది. ఈ ప్లాంట్ ఏర్పాటునకు సంబంధించి కంపెనీ బోర్డు డైరెక్టర్లు సమావేశమై గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఐస్‌క్రీంకు పెరుగుతున్న గిరాకీని దృష్టిలో పెట్టుకొని ఈ యూనిట్‌ను నెలకొల్పాలని నిర్ణయించినట్లు, వచ్చే ఏడాది నవంబర్ నాటికి ఈ యూనిట్ అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ వర్గాల వెల్లడించాయి.

వాణిజ్య

టప్పర్‌వేర్ దివాలా

ఆర్థిక సంక్షోభంలో ప్లాస్టిక్ కిచెన్‌వేర్ దిగ్గజం • అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు

తగ్గిన గిరాకీ, పెరిగిన పోటీతో కుదేలు • రూ.10వేల కోట్ల రుణ భారం

న్యూయార్క్, సెప్టెంబర్ 19: ప్రముఖ ప్లాస్టిక్ కిచెన్‌వేర్ బ్రాండ్ టప్పర్‌వేర్ దివాలా తీసింది. అమెరికా బ్యాంకర్‌ప్సీ కోర్టులో చాప్టర్ 11 బ్యాంకర్‌ప్సీ రక్షణను కోరుతూ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఆహార పదార్థాల నిల్వలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన ఈ సంస్థ.. ప్రస్తుత మార్కెట్‌లో నెలకొన్న పోటీని తట్టుకోలేక చతికిలపడింది. పర్యావరణ పరిరక్షణపై పెరిగిన అవగాహన, ప్లాస్టిక్ వినియోగంపై మారుతున్న కస్టమర్ల అభిప్రాయాలు సైతం టప్పర్‌వేర్ అమ్మకాలకు గండి కొట్టాయి.

80 ఏండ్ల కిందట..

అమెరికాలోని ఫ్లోరిడాలోగల ఓర్లాండో ప్రధాన కేంద్రంగా 1942లో టప్పర్‌వేర్ బ్రాండ్‌ను ఎర్ల్ టప్పర్ స్థాపించారు. 1946లో మార్కెట్‌కు వీటి ఉత్పత్తులు పరిచయమయ్యాయి. అప్పట్నుంచి టప్పర్‌వేర్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతూ వచ్చింది. కానీ మార్కెట్‌లో పెరిగిన పోటీతో అమ్మకాలు తగ్గుముఖం పట్టడం ప్రారంభమైంది. క్లీనెక్స్, టెఫ్లాన్, ఇతర బ్రాండ్ల దూకుడు ముందు టప్పర్‌వేర్ నిలదొక్కుకోలేకపోయింది. ఇక డైరెక్ట్ సేల్స్ నుంచి వినియోగదారులు దూరం జరుగడం కూడా సంస్థ వ్యాపారాన్ని దెబ్బతీసిందని దివాలా పిటిషన్‌లో టప్పర్‌వేర్ పేర్కొన్నది.

పీకల్లోతు అప్పులు

దివాలా పిటిషన్ ప్రకారం టప్పర్‌వేర్‌పై రూ.10,000 కోట్ల (1.2 బిలియన్ డాలర్లు) రుణ భారం ఉన్నది. రుణదాతలతో చేసుకున్న ఒప్పందాలనూ ఇది మీరినట్టు తెలుస్తున్నది. అయితే సుమారు రూ.5,700 కోట్ల (679.5 మిలియన్ డాలర్ల) ఆస్తులు కూడా ఉన్నట్టు కంపెనీ చెప్తున్నది. ఇక ప్రస్తుతం సంస్థ ఉద్యోగుల సంఖ్య 5,500. భారత్‌తోపాటు 41 దేశాల్లో వీరంతా పనిచేస్తున్నారు. 4.65 లక్షల కన్సల్టెంట్లూ ఉన్నారు. ఫ్రీలాన్స్ బేసిస్‌లో దాదాపు 70 దేశాల్లో టప్పర్‌వేర్ ఉత్పత్తులను అమ్ముతున్నారు.

**భారత్‌లో య